31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

బుధవారం 28 జనవరి 2026 పేజీలు : 8

## మున్సిపల్ ఎన్నికల ముందు సిరిసిల్ల బిఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్

- కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్లు
- కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జనవరి 27 :** సిరిసిల్ల మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో సిరిసిల్ల పట్టణానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు మాజీ కౌన్సిలర్లు వెల్దండి దేవదాస్, దూస వినయ్ ,గౌడరాజు పద్మశాలి సంఘం అధ్యక్షులు దూడం శంకర్,నాయకులు మండల సత్యం,గోవిందు రవి, ఆడెపు భాస్కర్ లు కాంగ్రెస్ పార్టీలో చేరారు. రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్, నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి గార్లు కాంగ్రెస్ -2లో

### ప్రశాంత వాతావరణంలో

# ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం

- జిల్లాలోని 5 మున్సిపాలిటీల్లో 379 వార్డులు
- జగిత్యాలజిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్





**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జనవరి 27 :** ప్రశాంత వాతావరణంలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు జిల్లా అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలోని 5 మున్సిపాలిటీలు జగిత్యాల, కోరుట్ల, మెట్పల్లి, రాయికల్, ధర్మపురిల్లో ఎన్నికలను నిర్వహించనున్నట్లు తెలిపారు. నేటి నుండి జనవరి 30వ తేది వరకు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభం అవుతుందని, జగిత్యాలలో రెండు నామినేషన్ కేంద్రాలు, కోరుట్లలో 3 నామినేషన్ కేంద్రాలు, మెట్పల్లి, రాయికల్, ధర్మపురిల్లో ఒక్కొక్కటి నామినేషన్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నామినేషన్లు దాఖలు చేసే ఎస్సీ, ఎస్టీ, బిసి అభ్యర్థులు రూ.1250 రుసుము చెల్లించాలని, జనరల్ అభ్యర్థులు రూ.2500 రుసుము చెల్లించాలని సూచించారు. జనవరి 31న నామినేషన్ల స్క్రూటీని చేసి పోటీలో ఉన్న అభ్యర్థుల తుది జాబితాను విడుదల చేస్తామని, ఫిబ్రవరి 1న నామినేషన్లపై అప్పీలుకు అవకాశం ఉంటుందని తెలిపారు. ఫిబ్రవరి 3 వరకు నామినేషన్ల ఉపసంహరణకు అవకాశం ఉంటుందని, ఉప సంహరణ అనంతరం పోటీలో ఉన్న అభ్యర్థుల తుది జాబితాను ప్రకటిస్తామన్నారు. ఫిబ్రవరి 11న ఉదయం 7 గంటల నుండి సాయంత్రం -2లో

### నామినేషన్ కేంద్రాల వద్ద

# పటిష్ట బందోబస్తు

- అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తన నియమాలను పాటించాలి
- జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జనవరి 27:** మున్సిపల్ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ సందర్భంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఎన్నికలు నిర్వహించే జగిత్యాల, రాయికల్, ధర్మపురి, కోరుట్ల, మెట్ పల్లి మున్సిపాలిటీలకు నేటి నుండి నామినేషన్ ప్రక్రియ ప్రారంభ కావడం జరుగుతుందని, నామినేషన్ ప్రక్రియకు అనుగుణంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత ఏర్పాట్లును చేయడం జరిగిందన్నారు. నామినేషన్ కేంద్రాల వద్ద 100 మీటర్ల పరిధి నిబంధన ఉంటుందని, నామినేషన్ సెంటర్ వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. నామినేషన్ల దాఖలు సందర్భంలో అభ్యర్థులు తప్పనిసరిగా ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఖచ్చితంగా పాటించాల్సి ఉంటుందన్నారు. నామినేషన్లు వేసే అభ్యర్థులకు ఎస్పీ పలు సూచనలు చేశారు. అభ్యర్థులు అనుమతి పొందిన వాహనాలను మాత్రమే వినియోగించాలని, ఊరేగింపు కార్యక్రమాలు ఎన్నికల నిబంధనలకు లోబడి నిర్వహించాలన్నారు. కుల, మత, ప్రాంత, వర్గ విభేదాలు రెచ్చగొట్టే విధంగా ఎవరూ మాట్లాడరాదని, వాహనాలకు లౌడ్ స్పీకర్లు వినియోగించాలంటే సంబంధిత అధికారుల నుండి అనుమతి తప్పనిసరిగా -2లో

### అభివృద్దే ధ్యేయంగా

# ప్రభుత్వంతో కలసి పని చేస్తున్నా

- మాజీ మంత్రి జీవన్ రెడ్డి వ్యాఖ్యలు ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నా
- విమర్శలు చేయడం కాదు.. అభివృద్ధి చేయండి.. జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్‌కుమార్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జనవరి 27 :** జగిత్యాల నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా ప్రభుత్వంతో కలసి పని చేస్తున్నానని, మాజీ మంత్రి జీవన్ రెడ్డి వ్యాఖ్యలు ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నానని, విమర్శలు చేయడం కాదు.. అభివృద్ధి చేయాలని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని మోతెరోడ్డులోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగిత్యాల అభివృద్ధి కోసమే బిఆర్ఎస్ గెలిచిన తాను ప్రభుత్వంతో కలిసి పని చేస్తున్నానని, రాష్ట్రంలోనే అత్యధికంగా జగిత్యాల పట్టణానికి రూ.62.5 కోట్ల నిధులు మంజూరు అయ్యాయన్నారు. మాజీ మంత్రి జీవన్ రెడ్డి పని కట్టుకొని తనపై విమర్శలు చేస్తున్నారని, విమర్శలు చేయడం కాదు... అభివృద్ధి చేయాలని హితవు పలికారు. పట్టణంలో సరైన మాస్టర్ ప్లాన్ లేకపోవడంతో ఇష్టారీతిన నిర్మాణాలు చెపట్టారని, దీనికి గత అధికారుల -2లో

# అమలులోకి ఎన్నికల ప్రవర్తన నియమావళి

- రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని
- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష
- హాజరైన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పట జనవరి 27 :** ఎన్నికల షెడ్యూల్ విడుదల అయినప్పటి నుండి ప్రవర్తనా నియమావళి అమలులో ఉంటుందని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డి, సీడీఎంఏ సెక్రటరీ శ్రీదేవి తదితరులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించగా, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలలో ఎన్నికల నిర్వహణకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అయినప్పటి నుండి ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉంటుందని, నామినేషన్ ప్రక్రియ, పోలింగ్ కేంద్రాలు, ఎన్నికల సామగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాలు, కౌంటింగ్ కేంద్రాలు, జోనల్, నోడల్ అధికారులు, పర్యవేక్షణ బృందాలు, పి ఓ లు, ఎ పి ఓ లు, ఎన్నికల సిబ్బంది నియామకం ప్రతి అంశంలో జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థులు -2లో

## ఉపాధ్యాయున్ని అభినందించిన జిల్లా కలెక్టర్



**చురకలు ప్రతినిధి,జగిత్యాల,జనవరి 27 :** సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఈనెల 23 వరకు నిర్వహించిన దక్షిణ భారత స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో జగిత్యాల జిల్లా రాయికల్ మండల కుమ్మరి పెల్లి ప్రాథమిక పాఠశాలలో పాఠశాలలో పనిచేస్తున్న కడకుంట్ల అభయ్ రాజ్ తయారు చేసిన సూపర్ సైన్స్ కిట్ ఉపాధ్యాయ బోధనోపకరణాల విభాగంలో ప్రదర్శనకు ద్వితీయ బహుమతి లభించింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ మంగళవారం అభయ్ రాజును అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రాము,పిఆర్టియూటిఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయినిపెల్లి ఆనంద్ రావు,యాళ్ళ అమర్నాథ్ రెడ్డి,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పొన్నం రమేష్,రాయికల్ మండలశాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అంతడుపుల గంగరాజం,రాపర్తి నరసయ్య, జిల్లా సైన్స్ అధికారి మచ్చ రాజశేఖర్ పాల్గొన్నారు.

## శిక్షణ టీచర్లకు ఈఎల్సి మంజూరు చేయాలి



**చురకలు విలేకరి,జగిత్యాల,జనవరి 27 :** ఉపాధ్యాయ వృత్యంతర శిక్షణలో పాల్గొన్న వారికి ఈఎల్సి మంజూరు చేయాలనీ తపస్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు బోయినపల్లి ప్రసాద్ రావు కోరారు. మంగళవారం జగిత్యాల జిల్లా విద్యాధికారికి తపస్ నేతలు ప్రసాద్ రావు, ప్రధాన కార్యదర్శి కొక్కుల రాజేష్ తదితరులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రసాద్ రావు,రాజేష్‌లు మాట్లాడుతూ 2025 వేసవి సెలవుల్లో ప్రభుత్వం జగిత్యాల జిల్లా ఉపాధ్యాయులకు వృత్యంతర శిక్షణ కార్యక్రమం నిర్వహించిందని వారు తెలిపారు. శిక్షణలో పాల్గొన్న టీచర్లందరికి ఈఎల్సి మంజూరు చేయాలనీ,ఇట్టి విషయంలో మండల విద్యాధికారులు,ప్రధానోపాధ్యాయులకు తగు సూచనలు చేయాలనీ తపస్ నేతలు డీఈఓను కోరారు. ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా బాధ్యులు రఘునందన్, రజినీకాంత్ తదితరులున్నారు.

## కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్...



**చురకలు విలేఖరి,జగిత్యాల, జనవరి, 27 :** జగిత్యాల పట్టణ మైనారిటీ యూత్ కాంగ్రెస్ నాయకులు అసిం సవన్ మరియు యువకులు కరీం అలిమ్ అఖిల్ సదాబ్ ఇమ్రాన్ మైనార్టీ లకు కేసీఆర్ చేసిన అభివృద్ధిని చూసి ఈరోజు జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరగా వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు ఆసిఫ్ జూనిడ్ రిజ్వాన్ చాంద్ భాయ్ సర్జీల్ ముజాహిద్దీన్ ఆరిఫ్ ఫహద్ ఫయాజ్ బారి ఇర్షబ్ బబ్లూ కాలిమ్ తదితరులు ఉన్నారు.

### ప్రశాంత వాతావరణంలో

# ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం

**మొదటి పేజీ తరువాయి....** వరకు పోలింగ్ నిర్వహిస్తామని, ఎక్కడైనా రీపోలింగ్ అవసరమైతే ఫిబ్రవరి 12న నిర్వహిస్తామని, ఫిబ్రవరి 13న ఓట్ల లెక్కింపు చేసిన అనంతరం విజయం సాధించిన అభ్యర్థులను ప్రకటిస్తామని తెలిపారు. ఫిబ్రవరి 16న విజయం సాధించిన కౌన్సిలర్ల ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం మున్సిపల్ చైర్పర్సన్లు, వైస్ చైర్మన్లను ఎన్నికకు ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. జగిత్యాలలో మున్సిపల్, మెప్మా కార్యాలయాల్లో నామినేషన్ల కేంద్రాలను ఏర్పాటు చేశామని, కోరుట్లలో మున్సిపల్, మండల పరిషత్ కార్యాలయాల్లో, సినారే భవన్లో నామినేషన్ల కేంద్రాలను ఏర్పాటు చేశామని, రాయికల్, ధర్మపురిల్లోని మున్సిఫల్ కార్యాలయాల్లో నామినేషన్ కేంద్రాలను ఏర్పాటు చేశామని, మెట్పల్లిలో మెప్మా కార్యాలయంలో నామినేషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. జిల్లాలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు జిల్లాలో రిటర్నింగ్ అధికారులు 56 మంది, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు 56లను నియమించామని తెలిపారు. జిల్లాలో 50 మంది జోనల్ అధికారులు, ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు 6, ఎస్-ఎస్ఎస్ బృందాలు 5ను నియమించామని తెలిపారు. అనంతరం అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని 5 మున్సిపాలిటీల్లో 379 వార్డుల్లో ప్రశాంతంగా ఎన్నికల నిర్వహించేందుకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో 50 సమస్యత్మాక పోలింగ్ కేంద్రాలు గుర్తించామని, సజావుగా పోలింగ్ నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో జగిత్యాల ఆర్డివో మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

# అమలులోకి ఎన్నికల ప్రవర్తన నియమావళి

**మొదటి పేజీ తరువాయి....**ఎన్నికల ప్రవర్తన నియమాలని ఖచ్చితంగా పాటించాలని, ఎన్నికల నిర్వహణలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. పోలింగ్, నామినేషన్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. ఎన్నికలలో వినియోగించే బ్యాలెట్ బాక్సులు, సామగ్రి, బ్యాలెట్ ప్రింటింగ్ కు అవసరమైన ఏర్పాట్లు, నామినేషన్ స్వీకరణ కేంద్రంలో ఏర్పాట్లు చేయాలని, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు చేయాలని తెలిపారు. పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిగేలా పర్యవేక్షించాలని, స్వేచ్ఛగా, నిర్భయంగా ప్రజలు తమ ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో సజావుగా సాగేందుకు అవసరమైన పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ జిల్లాలోని సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో 39 వార్డులు, వేములవాడ మున్సిపల్ పరిధిలో 28 వార్డులు ఉన్నాయని వెల్లడించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఎన్నికలు నిర్వహించేందుకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా వెబ్ కాస్టింగ్, నోడల్ అధికారులు, జోనల్ అధికారులు, రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులు, పి ఓ లు, ఓ పి ఓల నియామకం, శిక్షణ, ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాల ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని, అధికారుల సమన్వయంతో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, అదనపు ఎస్పీ చంద్రయ్య, డీఈఓ జగన్ మోహన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, సంపత్, ఎన్నికల అధికారులు శ్రీనివాసాచారి, ప్రవీణ్, అన్సర్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం, మీర్జా ఫసహత్ అలీ బేగ్ తదితరులు పాల్గొన్నారు.

### అభివృద్దే ధ్యేయంగా

# ప్రభుత్వంతో కలసి పని చేస్తున్నా

**మొదటి పేజీ తరువాయి...**నిర్లక్ష్యమే ప్రధాన కారణమన్నారు. ఎల్ఎల్ గార్డెన్ వద్ద రోడ్డు సౌకర్యం లేకపోవడంతో రూ.1కోటి రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేస్తే మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఇటీవలే పరిశీలనకు వెళ్లి కల్వర్టు లేదని, రోడ్డు వెడల్పు సరిగా లేదని విమర్శలు చేశారన్నారు. ధర్మ సముద్రం నుండి చింతకుంట వరకు కాలువలు ఎవరి హయాంలో కబ్జాకు గురయ్యాయో ప్రజలకు తెలుసునన్నారు. ఇంటిగ్రేటెడ్ మార్కెట్ విషయంలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఆయన విజ్ఞతకు వదిలేస్తున్నానని, రాష్ట్ర వ్యాప్తంగా ఇంటిగ్రేటెడ్ మార్కెట్లు పూర్తి కాలేదని, జగిత్యాలలోనే పూర్తి చేసి ప్రారంభించామని, అయితే కాంట్రాక్టర్కు రూ.9కోట్ల బకాయిలు పెండింగ్లో ఉన్నాయని, ప్రాథమిక సమాచారం లేకుండా తనపై మాజీ మంత్రి జీవన్రెడ్డి బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని, వారి హోదాను వారే దిగజార్చుకునేలా వ్యాఖ్యలు చేస్తున్నారని, మాజీ మంత్రి జీవన్ రెడ్డిపై తనకు గౌరవం ఉందని, ప్రజలు అన్ని గమనిస్తున్నారన్నారు. జగిత్యాల పట్టణాభివృద్ధే ధ్యేయంగా విస్తృతంగా సేవ చేయడానికి నాణ్యమైన పనులు చేపట్టడానికి ప్రభుత్వంతో కలసి పని చేస్తున్నానన్నారు. మాజీ మున్సిపల్ చైర్మన్లు గిరి నాగభూషణం, ఆడువాల జ్యోతి లక్ష్మణ్, నాయకులు గట్టు సతీష్, దామోదర్ రావు, జిలానీ, దుమాల రాజ్ కుమార్, ఫారూక్ పాల్గొన్నారు.

### నామినేషన్ కేంద్రాల వద్ద

# పటిష్ట బందోబస్తు

మొదటి పేజీ తరువాయి... పొందాలన్నారు. వాహనాలపై రిటర్నింగ్ అధికారి జారీ చేసిన పర్మిట్ ఒరిజినల్ కాపీతో పాటు వాహనం నంబర్, అభ్యర్థి పేరు ప్రదర్శించాలని, నామినేషన్ కేంద్రంలోకి మొబైల్ ఫోన్లు తీసుకెళ్లడానికి అనుమతి లేదన్నారు. నామినేషన్ సమర్పించడానికి ఊరేగింపుతో వచ్చే అభ్యర్థి తన అనుచరులు, మద్దతుదారులు మొదలైన వారు రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి 100 మీటర్ల పరిధి వరకు మాత్రమే అనుమతిస్తామని, రిటర్నింగ్ అధికారి కార్యాలయంలోకి ప్రవేశం ఎన్నికల నిబంధనల ప్రకారం అభ్యర్థి, మరో ఇద్దరికి మాత్రమే అనుమతి ఉందన్నారు.

## మున్సిపల్ ఎన్నికల ముందు సిరిసిల్ల బిఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్

**మొదటి పేజీ తరువాయి....** కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వచ్చి పార్టీలో చేరడం జరిగింది అన్నారు.. 10 సంవత్సరాల పరిపాలనలో ప్రజలకు న్యాయం జరగలేదని ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు అన్ని వర్గాల సంక్షేమ దృష్టిలో ఉంచుకొని ప్రజాపాలన కొనసాగిస్తున్నారని తెలిపారు..

## చెత్త రహిత గ్రామంగా తీర్చిదిద్దుదాం

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జనవరి 27 :** గుండారం గ్రామాన్ని చెత్తరహిత గ్రామంగా తీర్చిదిద్దుదామని సర్పంచ్ జంగిలి పోచాలు ఉపసర్పంచ్ అంబిరి రాజేందర్ అన్నారు. గుండారం గ్రామంలో గత వారం రోజులుగా స్పెషల్ పారిశుద్ధ్య పనులు గ్రామ కార్యదర్శి బచ్చల ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా గుండారంలోని వివిధ వాడల్లో పూర్తిస్థాయిలో పారిశుద్ధ పనులను నిర్వహించడం జరిగింది.

# సర్పంచ్‌కు వచ్చే వేతనాన్ని విద్యార్థుల భవిష్యత్ కోసం

**-విద్యా వాలంటీర్లకు రు.10వేలు అందిచిన సర్పంచ్ బాస శ్రావణ్**



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం జనవరి (27) :** ప్రతి నెల సర్పంచ్ కు వచ్చే వేతనాన్ని విధ్యర్డుల భవిష్యత్ కోసం ఉపయెగిస్తానని జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం తిమ్మాపూర్ సర్పంచ్ బాస శ్రావణ్ అన్నారు. ప్రాథమిక పాఠశాలలో విద్యా వాలంటీర్లకు వేతనం కింద రూ.10 వేలు మంగళవారం అందజేశారు. నూతనంగా సర్పంచిగా ఎన్నికైన తర్వాత గత నెలలో పాఠశాలలో జరిగిన సమావేశానికి హాజరైన ఆయనను ఇద్దరు విద్యా వాలంటీర్లను నియమించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరారు. నియమించటమే కాకుండా ప్రభుత్వం 3500 ఇచ్చే గౌరవవేతనం రూ.6,500తో పాటు సొంత డబ్బులు రూ.3,500కలుపుకొని మొత్తం రూ.10 వేలను తనుసర్పంచ్ పదవీ కాలం వరకు వేతనంగా చెల్లిస్తానని సమావేశం లో ప్రకటించారు. ఈ మేరకు ఇద్దరు విద్యావాలంటీర్లను నియమించి మొదటి నెల వేతనంగా వారికి రూ.10 వేలు వారికి అందజేశారు. ఈకార్య క్రమంలో ఉపాధ్యాయులు,పంచాయతీ పాలకవర్గ సభ్యులు తదితరులు ఉన్నారు.

# డబ్బ సిఎస్ఐ చర్చ్ 15వ వార్షికోత్సవ ఆరాధన

**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం జనవరి (27) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని డబ్బా గ్రామంలో సిఎస్ఐ చర్చ్ 15వ వార్షికోత్సవ ఆరాధన కార్యక్రమం సందర్భంగా మంగళవారం ఇబ్రహీంపట్నం పాస్ట్రేట్ చైర్మన్ రెవరెండ్ కె బాబురావు అధ్యక్షతన వార్షికోత్సవం జరిగింది. ఈకార్యక్ర మానికి ముఖ్య ప్రసంగీకులు రెవరెండ్, చందుర్తి పాస్టర్ ఎ ప్రశాంత్ హాజరై తన ప్రసంగాన్ని క్రైస్తవ సోదరులకు దేవుని మందిరము దాని ప్రాముఖ్యతను, సంఘము యొక్క బాధ్యతలు విధివిధానాలు వివరించి సంఘ ఐక్యత కొరకు దేవుని సన్నిధానంలో అందరూ బాధ్యతతో ఉండాలని,ఆ యేసు చెప్పిన ప్రేమ కరుణ ఆప్యాయత మానవత్వం అనే విషయాలు అందరూ పాటించాలని ,తన ప్రసంగంలో వివరించారు. వీరితో పాటు వేములకుర్తి పాస్టర్ డి సందీప్, గ్రామ క్రైస్తవ సంఘంసభ్యులు, రెవరెండ్ పాస్ట్రేట్ ఛైర్మెన్ బాబురావు, సందీప్ పాస్టర్‌లను కలిసి రెవరెండ్ ఎ



ప్రశాంత్‌లను శాలువలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో డబ్బా క్రైస్తవ సభ్యులు దేశెట్టి జీవన్.నేమూరీ శ్రీధర్, దేశెట్టి దేవనంద,కరుణాకర్, కంఠం ఏసుదాసు,పురుషోత్తం, సొలమోన్,రాజు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ కానిస్టేబుల్ రాముకు అభినందనలు



**చురకలు ప్రతినిధి,బీర్‌పూర్,జనవరి 27 :** జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల కేంద్రానికి చెందిన ఆరెల్లి రాము గత 14 ఏళ్లుగా పోలీస్ కానిస్టేబుల్ గా విధులు నిర్వర్తిస్తూ సోమవారం జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్నారు.మంగళవారం ప్రశంసపత్రం అందుకున్న కానిస్టేబుల్ రామును గ్రామస్తులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## జగిత్యాలలో 2 నామినేషన్ల కేంద్రాల ఏర్పాటు




**చురకలు విలేకరి, జగిత్యాల,జనవరి 27 :** జగిత్యాల మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా పట్టణంలో రెండు నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను ఏర్పాటు చేశారు. నేటి నుండి జనవరి 30 వరకు ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు అధికారులు నామినేషన్లను స్వీకరించనున్నారు. కాగా పట్టణంలోని 1వ వార్డు నుండి 21వ వార్డు వరకు మున్సిపల్ కార్యాలయంలో నామినేషన్లను స్వీకరించనుండగా, 22వ వార్డు నుండి 50వ వార్డు వరకు మెప్మా కార్యాలయ భవనంలో నామినేషన్లను అధికారులు స్వీకరించనున్నారు.

## ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి



**-అదనపు కలెక్టర్ గడ్డం నగేష్**

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జనవరి 27 :** వచ్చే నెల ఫిబ్రవరి 25 తేదీ నుంచి మార్చి 16 వ తేదీ వరకు నిర్వహించనున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల నిర్వహణ కోసం పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఛాంబర్‌లో అదనపు ఎస్పీ డి.చంద్రయ్య తో కలిసి సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పరీక్షా కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. ప్రశ్నపత్రాలను పరీక్షా కేంద్రాలకు తరలించే సమయంలో పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలన్నారు. ఇతరులు ఎవరూ కూడా పరీక్షా కేంద్రాల్లో ఉండరాదని,గుర్తింపు పొందిన వారిని తప్ప ఎవరినీ అనుమతించరాదని ఆదేశించారు. వేసవి దృష్ట్యా వైద్యశాఖ అధికారులు పరీక్షా కేంద్రాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలన్నారు. ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని సూచించారు .ఫ్లయింగ్, సిట్టింగ్ స్క్వాడ్‌లను నియమించాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన చోట మహిళా పోలీస్ సిబ్బందికి డ్యూటీ కేటాయించాలని సూచించారు. కేంద్రాల్లో పరీక్ష రాసే వారికి అన్ని వసతులు కల్పించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి శరత్ కుమార్, వైద్య ఆరోగ్య, ఎలక్ట్రిసిటీ, రెవెన్యూ, పోస్టల్, ఇంటర్మీడియట్ విద్య, ఆర్టీసీ సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐ నవీన్ కుమార్‌ను సన్మానించిన బిజేపి నాయకులు



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం జనవరి (27) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలానికి ఎస్ఐగా వచ్చిన నవీన్ కుమార్‌ను మంగళవారం భారతీయ జనతా పార్టీ మండల నాయకులు కలిశారు. ఈసందర్భంగా మండల అధ్యక్షులు బాయి లింగారెడ్డి మాట్లాడుతూ మండలశీలో శాంతిభద్రలను కాపాడాలని యువత చెడు అలవాట్లు పడకుండా యువతకోసం అవగాహన సందస్సు కార్యక్రమలు నిర్వహించాలి కోరారు. అంతకు ముందు శాలువలతో సన్మానించి మండలని రావటం పట్ల శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు సుంచు రణధీర్, పంతంగి వెంకటేష్ యాదవ్, మండల కార్యదర్శి ఏళ్ళ శ్రీనివాస్, మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు గడ్డం సంజీవ్ రెడ్డి,మండల కోశాధికారి లవంగ శేఖర్, బీజేవైఎం ఉపాధ్యక్షులు పుస్తెమ్ మహేందర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉటూరి హరీష్ కుటుంబానికి బ్రహ్మశ్రీ ఆశీస్సులు



**చురకలు విలేకరి జగిత్యాల జనవరి (27) :** జగిత్యాల జిల్లా గుట్ట రాజేశ్వరస్వామి దేవస్థానం సన్నిధిలో శివ మహాపురాణ ప్రవచన జ్ఞాన యజ్ఞము బ్రహ్మశ్రీ భాస్కరశర్మ మంగళవారం ఉటూరి హరీష్ - ఉటూరి కళ్యాణి దంపతులను ఆశీర్వధించారు. ఈనెల 20 నుండి 28 వరకు జరుగనున్న శివ మహాపురాణం భగవత సప్తాహ ప్రవచన కర్త, అభినవ శుక, భాగవతం భాస్కర బీరుద్దాంకితులు బ్రహ్మ శ్రీ బుర్రా భాస్కర శర్మ చే అత్యంత భక్తి శ్రద్దలతో ప్రవచన కార్యక్రమం. నడుస్తుండగా పెద్ద ఎత్తున భక్తులు, మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఉటూరి కుటుంబ సభ్యులు ఆసక్తితో కార్యక్రమం నిర్వహిస్తుండగా మంగళవారం ప్రభుత్వ ఉపాధ్యాయులు ఉటూరి హరీష్-ఉటూరి కళ్యాణి దంపతులను శాలువాతో సన్మానించి, శివుడి ప్రతిమను అందించిన బ్రహ్మశ్రీ భాస్కర శర్మ వారిని ఆశీర్వధించి, ఆశీస్సులు అందించారు.

## రైతులకు రాయితీపైన వేప నూనె పంపిణీ



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం జనవరి (27) :** జాతీయ ఆహార భద్రత మిషన్ పథకంలో భాగంగా జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో 50 శాతం రాయితీపైన వేపనూనె ఇమేమేక్టిన్ బెంజ్యట్ పురుగు మందులని 100శాతం రాయితీ పైన రైతులకి మొక్కజొన్న పంట క్షేత్రంలో పంపిణీ చేశారు. రైతులు మెదలైన యాజమాన్య పద్ధతులు పాటించడం ద్వారా అధిక దిగుబడులు సాదించాలని వ్యవసాయ అధికారుల సూచన మేరకు పురుగుమందులు వాడాలని రైతులకి మండల వ్యవసాయ అధికారి రాజ్‌కుమార్ సుచించారు. అవసరమైన రైతులు పట్టాదార్ పాస్‌బుక్,ఆధార్‌కార్డు జెరాక్స్‌తో ఇబ్రహీంపట్నం రైతు వేదికలో సంప్రదించాలన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ బద్దం గోపి,ఎఇఓ వినోద్,సాగర్, రైతులు పాల్గొన్నారు.

# జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలి

**-మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి శోభారాణి**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జనవరి 27 :** మహాత్మా గాంధీ జాతీయ ఉపాధిహామీ పథకాన్ని పునరుద్ధరించాలని మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి శోభారాణి అన్నారు. జగిత్యాల జిల్లాలోని పెగడపల్లి మండలం బతికేపల్లి గ్రామంలో ఉపాధి హామీ వర్కర్స్ మంగళవారం మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి శోభారాణి అధ్యక్షతన సమావేశం జరుగగా జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి, పెగడపల్లి మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సింగ సాని విజయలక్ష్మిలు హాజరయ్యారు.ఈ సందర్భంగా శోభారాణి మహిళా కూలీలను ఉద్దేశించి మాట్లాడుతూ గ్రామీణ ఉపాధి హామీ పథకం మహాత్మా గాంధీ! పేరును తొలగిస్తూ కేంద్ర ప్రభుత్వ నిర్ణయం తీసుకోవడం సరైన నిర్ణయం కాదన్నారు.మహాత్మా గాంధీ మన దేశానికి స్వాతంత్రం తెచ్చిన గొప్ప మహనీయుడని ఆమె కొనియాడారు. ఉపాధిహామీ పథకానికి గాంధీ పేరు లేకుండా చేయాలని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కుట్రలు చేస్తుందని శోభారాణిలు ఆరోపించారు. ఎంతోకాలంగా దేశవ్యాప్తంగా ప్రజా ఉద్యమాల ఫలితంగా ఎంజిఎన్ఆర్ ఎజిఎన్ రూపుదిద్దుకుందని, ప్రతి చేతికి పని, పనికి తగ్గ వేతనం అనే హామీ ఈ పథకం ద్వారా ప్రజలకు సిద్ధించిదని శోభారాణి తెలిపారు. గ్రామీణ భారతంలో పని కోరుకునే వారికి చట్టబద్ధమైన హక్కును కల్పించిందని ఆమే గుర్తు చేశారు. దేశవ్యాప్తంగా 100 రోజులు ఉపాధికి కూలీలకు భరోసా కల్పిస్తూ హామీ ఇచ్చిందని,వికేంద్రీకృత పాలనను బలోపేతం చేసిందని శోభారాణి ఉద్ఘాటించారు.శక్తివంతం చేసిందని ఆమె కొనియాడారు.మహిళలు, భూమిలేని నీరుపేదలను ఇంతటి మహోన్నత పథకానికి జాతిపిత మహాత్మా గాంధీ పేరు పెడితే ఓర్వలేని బిజెపి ప్రభుత్వం,అయన పేరును తొలగించాలని నిర్ణయం తీసుకొని, గాంధీజీ పేరు మార్పు,విలువల పట్ల ఉన్న దీర్ఘకాల అసౌకర్యాన్ని ఆ నమ్మకాన్ని ప్రతిబింబించేలా చేస్తుందని శోభారాణి ఆరోపించారు.ప్రజాకేంద్రిత సంక్షేమ చట్టంతో జాతిపితకు ఉన్న అనుబంధాన్ని తొలగించేందుకు ప్రయత్నం చేస్తున్నారని ఆమె దుయ్యాబట్టారు. కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేయడానికి బిల్లులను ప్రవేశ పెట్టడం అత్యంత ఆందోళనకరమని పేర్కొన్నారు.ఉద్దేశ పూర్వకమైన అడుగు వేసింది, చరిత్రత్మకమైన హక్కుల ఆధారిత ప్రజల చట్టాన్ని బలహీన పరచడం భారతదేశంలో అత్యంత గుర్తింపు పొందిన సంక్షేమ చట్టం నుండి మహాత్మా గాంధీ పేరు విలువలను తొలగించేందుకు చేసిన రాజకీయ కుట్ర అని ఆమె విమర్శించారు. అనాలోచిత నిర్ణయాలతో కేంద్రం వ్యవహరించడం ప్రజా వ్యతిరేకమని శోభారాణి పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ పక్షాన కేంద్రం నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని శోభారాణి డిమాండ్ చేశారు.అనంతరం మహిళలతో మాట్లాడి కేంద్రం కుట్రపూరిత ధోరణి వివరించి,కూలీల ఇబ్బంది,సమస్యలను శోభారాణి,విజయలక్ష్మిలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో బతికేపల్లి సర్పంచ్ ముంజ మహేశ్వరి మధుకర్,మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు సింగసాని విజయలక్ష్మి, మహిళల పాల్గొన్నారు.

## ఎస్సారెస్పీ కాలువలో పడి వ్యక్తి గల్లంతు



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జనవరి (27) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో వ్యక్తి గల్లంతు అయిన ఘటన సోమవారం రాత్రి చోటుచేసుకుంది.గ్రామస్తులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.జింక గంగాధర్ (46)అనే వ్యక్తి వారి బంధువుల అంత్యక్రియలకు వెళ్లి రాత్రి 8.00 గంటలకు ఎస్సారెస్పీ కెనాల్‌లో స్నానము చేయటానికి మెట్ల నుండి దిగుతుండగా అకస్మాత్తుగా కాలుజారి కెనాల్ లో పడి కొట్టుకపోయడని,బాదితుని సోదరుడు జింక శ్రీనివాస్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు.ఎస్సారెస్పీ కెనాల్ నీళ్లను ఆపి మృతదేహం కోసం గాలింపు చర్యలు చెపడుతున్నారు.

## సర్పంచ్‌ల ఫోరం ఆధ్వర్యంలో ఎస్ఐకి సన్మాణం




**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జనవరి (27) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండల సర్పంచ్‌ల ఫోరం అధ్వర్యంలో మంగళవారం ఇబ్రహింపట్నం మండలనికి ఇటీవల వచ్చిన ఎస్ ఐ నవిన్ కుమార్ ను మండల సర్పంచ్ లు మర్యాద పూర్వకంగా కలిసి శాలువలతో సన్మానించి పులమెక్కలను అందచేసి మండలనికి రావటం పట్ల శుభాకాంక్షలు తెలిపారు.ఈకార్యక్రమంలో సర్పంచ్‌ల పోరం అధ్యక్షుడు కాశిరెడ్డి బస్కర్ రెడ్డి,ఉపాధ్యక్షుడు తరి రామనుజం, సర్పంచ్ లు బద్దం గోఫి, కల్లెడ గంగాధర్,బస శ్రావణ్, బండి రాజేష్, తోట రమేష్, కానుగంటి లౌక్య శేఖర్,కనుక నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను సందర్శించిన అదనపు ఎస్పీ



**చురకలు విలేకరి, ధర్మపురి, జనవరి 27 :** మున్సిపల్ ఎన్నికల సందర్బంగా ధర్మపురి పట్టణంలోని పోలింగ్ కేంద్రాలను మంగళవారం జగిత్యాల జిల్లా అదనపు ఎస్పీ శేషాద్రినిరెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, సాంస్కృతాంధ్ర కళాశాలలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రజలు పోలీస్ శాఖకు సహకరించాలని, నిబంధనలకు విరుద్ధంగా ఎవరు వ్యవహరించినా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అదనపు ఎస్పీ వెంట ధర్మపురి సీఐ రాంనర్సింహారెడ్డి, మున్సిపల్ కమిషనర్ మామిళ్ల శ్రీనివాస్ రావు, ఎస్ఐ జి. మహేష్, సిబ్బంది తదితరులున్నారు.

## చిత్రవేణిగూడెంలో పశువైద్య శిబిరం




**చురకలు విలేకరి,బీర్‌పూర్,జనవరి 27 :** బీర్‌పూర్ మండలంలోని చిత్రవేణి గూడెం గ్రామంలో మంగళవారం పశువైద్యాధికారి డా.సునీల్ కుమార్ ఆధ్వర్యం లో ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా పశువులకు ఉచితంగా చికిత్స చేసి టీకాలు,మందులు అందించి పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిక్రం మారుతి, ఉప సర్పంచ్ కుదిమేత గంగారాం,వార్డు సభ్యులు,పశు పోషకులు,మాజీ ఉప సర్పంచ్ చిక్రం భీము,గంగు,దిలీప్, సురేందర్ ,గణేష్,సాయికుమార్,గోపాల మిత్రులు అరుణ్ కుమార్,భూమేష్ పాల్గొన్నారు.

## సమ్మక్క సారలమ్మ జాతరవద్ద ప్రత్యేక వైద్య శిబిరం

**చురకలు ప్రతినిధి,హుజురాబాద్,జనవరి 27 :** హుజురాబాద్ రంగనాయకుల గుట్ట వద్ద జరిగే బుధ,గురు శుక్రవారాల్లో జరిగే సమ్మక్క సారలమ్మ జాతరలో పాల్గొనే భక్తుల సౌకర్యం కోసం ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామని డిప్యూటీ డిఎంహెచ్ డాక్టర్ చందు తెలిపారు.మంగళవారం అయన వైద్య సిబ్బందితో కలిసి రంగనాయకుల గుట్ట దగ్గర సమ్మక్క సారలమ్మ జాతర స్థలం సందర్శించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ..భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా 24 గంటలు వైద్య సిబ్బంది వైద్య శిబిరాలలో చికిత్స అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు.108వాహనాలు అందుబాటులో ఉంటాయని,అస్వస్థతకు గురయ్యే రోగులను వెంటనే ప్రాంతీయ ఆసుపత్రి హుజురాబాద్‌కు తరలించే ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.అనంతరం అయన హుజరాబాద్ బస్టాండ్ లో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని సందర్శించి సూచనలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మామిండ్లవాడ వైద్యాధికారిని డాక్టర్ జరీనా,సమ్మక్క సారలమ్మ జాతర కమిటీ చైర్మన్,సభ్యులు ఆరోగ్య బోధకులు పంజాల ప్రతాప్,హెల్త్ అసిస్టెంట్ సత్యం తదితరులు పాల్గొన్నారు.

## సమ్మక్క సారలమ్మ పండుగా జాతర ఏర్పాట్ల పరిశీలన



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జనవరి 27 :** ఈనెల 29 నుండి మూడు రోజులపాటు అతిపెద్ద వనదేవతల పండగ అయినా సమ్మక్క సారలమ్మ పండగ ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్‌లో జరగనుండగా అందుకు సంబంధించిన ఏర్పాట్లను ఉపసర్పంచ్ కొండాపురం వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ పాలకవర్గం పరిశీలించారు.జాతరకు వచ్చే భక్తులు వాహనాలు ఎక్కడ పార్కింగ్ చేయాలో అట్టి స్థలాన్ని స్థానిక ఎస్సై రాహుల్ రెడ్డి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి ఇల్లందుల శ్రీనివాస్ రెడ్డి,చల్ల మహేందర్ రెడ్డి , మిట్టపల్లి బాలయ్య పద్మారెడ్డి,తదితరులు ఉన్నారు.

## జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ పోటీల్లో గుల్లకోట క్రీడాకారులు



**చురకలు,విలేఖరి,వెల్గటూర్,జనవరి 27 :** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం గుల్లకోట గ్రామానికి చెందిన హ్యాండ్ బాల్ క్రీడాకారులు మడ్డి వంశీ, గొల్లపల్లి విష్ణువర్ధన్, చొప్పరి అరవింద్ లు ఈ నెల 26 నుండి 30 వరకు గుజరాత్ రాష్ట్రంలో జరుగుతున్న జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ పోటిల్లో పాల్గొంటున్నారు. డిసెంబర్ 12నుండి14 వ వరకు మహబూబ్ నగర్ జిల్లాలో జరిగిన 69వ ఎస్,జి,ఎఫ్ అండర్ 19 హ్యాండ్ బాల్ రాష్ట్రస్థాయి పోటీలలో ప్రతిభ కనబరచడంతో వీరిని ఎంపిక చేసినట్లు సీనియర్ క్రీడాకారుడు జైనపురం సాయికుమార్ తెలిపారు.వీరి ఎంపిక పట్ల హ్యాండ్ బాల్ అసోసియేషన్ అఫ్ కరీంనగర్ జిల్లా అద్యక్ష ,కార్యదర్శులు వడ్లూరి రాజు,జిట్టబోయిన శ్రీనివాస్ , ట్రెజరర్ కలిగేటి శ్రీనివాస్,జెట్టిపల్లి అశోక్‌లు,గ్రామ సర్పంచ్ గొల్లపల్లి మల్లేశం , ఉప సర్పంచ్ అరిగెల జయవ్వ,మాజీ సైనికులు ముదుగంటివెంకటరమణారెడ్డి, ఆఫీస్,ఎఎస్ఐ (సిఐఎస్ ఎఫ్) బాస మహేష్,సీనియర్ క్రీడాకారులు వంశీ, అక్షయ్,జీవన్ గ్రామస్థులు అభినందించారు.

## తహసీల్దార్‌కు సన్మానం



**చురకలు విలేకరి, మెట్‌పల్లి, జనవరి 27 :** మెట్ పల్లి తహసీల్దార్ ఉత్తమ తహసీల్దార్ జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ చేతుల మీదుగా గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ప్రశంసపత్రం అందుకోగా,ఆమెను మంగళవారం జగ్గాసాగర్ గ్రామ సర్పంచ్ పుల్ల సాయగౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తహసీల్దార్ ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజుపాత్రెడ్డి, దేవనపల్లి సాగర్, రఘు తదితరులు పాల్గొన్నారు.

# జాతర ప్రశాంత వాతావరణంలో జరుపుకుందాం

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 27 :** కమాన్ పూర్ మండలం గుండారం గ్రామంలో బుధవారం నుండి ప్రారంభమయ్యే శ్రీ సమ్మక్క సారలమ్మ జాతరను ప్రశాంత వాతావరణంలో జరుపుకుందామని కమాన్ పూర్ తహసిల్దార్ ముస్త్యాల వాసంతి,ఎంపీడీవో సాదినేని ప్రియాంక, ఎస్సై కొట్టే ప్రసాద్ అన్నారు. మంగళవారం గ్రామసర్పంచ్ జంగిలి పోచాలు,జాతర చైర్మన్ పిడుగు శంకర ఆధ్వర్యంలో జాతర కార్యక్రమాలను టెంకాయ కొట్టి ప్రారంభించారు.ఈ



సందర్భంగా వారు మాట్లాడుతూ బుధవారం శ్రీ సారలమ్మ గుండారం రాజేంద్రనగర్ నుండి,గురువారం సమ్మక్క తల్లిని తేవడం జరుగుతుందని భక్తులు ప్రశాంత వాతావరణంలో ఓపికగా తీసుకు రావాలని అన్నారు .ఎటువంటి గొడవలకు తావివ్వకుండా ప్రశాంత వాతావరణ కొరకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. అలాగే భక్తులకు పూర్తిస్థాయిలో సౌకర్యాలు ఏర్పాటు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీ సౌమ్య, ఆర్ఐ స్రవంతి, జీపీఓ లు కృష్ణ, జ్యోతి, ఉప సర్పంచ్ అంబీరి రాజేందర్, మాజీ సర్పంచ్ ఆకుల ఓదెలు , వార్డు సభ్యుడు పిడుగు ఎల్ఐసి సది ,వైస్ చైర్మన్ జంగిలి కనకయ్య, గ్రామ కార్యదర్శి బచ్చల ప్రసాద్, పిడుగు స్వామి, గుండ నరసయ్య, దండే కనుక రత్నం, వడ్లకొండ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవానికి గర్వకారణం

**-కొంగర అఖిల్‌కు ఉత్తమ సూపర్వైజర్ అవార్డు**

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 27 :** గోదావరిఖని సింగరేణి సంస్థలోని ఆర్‌జి1 ప్రాంతం ఒకటి, మూడు ఇంక్లైన్లలో విశేష సేవలు అందిస్తూ సహచరుల అభిమానాన్ని చూరగొన్న కొంగర అఖిల్‌కు 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ సూపర్వైజర్ అవార్డు లభించడం సంస్థకే గర్వకారణంగా నిలిచింది. మృదుస్వభావం, పని పట్ల నిబద్ధత, అందరితో కలిసిమెలిసి ఉండే గుణంతో "అందరివాడు"గా పేరొందిన అఖిల్, జనరల్ మేనేజర్ చేతుల మీదుగా ఈ అవార్డును స్వీకరించారు.ఆర్‌జి1లో ఒకటి, మూడు ఇంక్లైన్ అవార్డు గ్రహీతగా ఎంపికైన అఖిల్‌కు రిలేసి బృందం తరఫున హృదయపూర్వక శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. ఈ గౌరవం సాధించడంలో తోడ్పడిన ఒకటి ఇంక్లైన్ అధికారులకు, షిఫ్ట్ ఇన్‌చార్జ్ సాయివెంకటక్‌కు, అఖిల్‌తో కలిసి పనిచేసిన సహచర బృందానికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎన్‌డిఎల్ బృందానికి చెందిన గాజే ప్రభాకర్, రవీందర్, జనగామ స్వప్న, ఫక్రుద్దీన్ బాయ్, సుతారి రాజేందర్, రామగిరి అంకుల్, నాహేమియా, సమ్మన్న, కుమారస్వామి తదితరులు అఖిల్‌కు శుభాకాంక్షలు తెలిపారు. కష్టపడి పనిచేసే




ఉద్యోగులకు గుర్తింపు లభిస్తే మరింత ఉత్సాహంతో పనిచేస్తారన్న సందేశాన్ని ఈ అవార్డు చాటుతోందని వారు పేర్కొన్నారు.సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్లో క్రమశిక్షణ, భద్రత, ఉత్పాదకతకు అఖిల్ చేసిన కృషి యువ ఉద్యోగులకు ఆదర్శంగా నిలుస్తోందని సహచరులు అభిప్రాయపడ్డారు. గణతంత్ర దినోత్సవ వేళ అందుకున్న ఈ గౌరవం అఖిల్ ప్రయాణానికి మరింత ప్రోత్సాహం ఇచ్చిందని, రానున్న రోజుల్లోనూ సంస్థకు మరిన్ని విజయాలు అందించాలని ఆకాంక్షించారు.

# కన్నుల పండుగగా రుద్ర హోమం



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జనవరి 27 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని కిషన్‌దాస్‌పేట శ్రీ ఆంజనేయస్వామి పురాతన ఆలయం లో 18వ వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం కన్నుల పండుగగా రుద్ర హోమం కార్యక్రమం జరిగింది. శ్రీ ఆంజనేయ స్వామి పురాతన ఆలయంలో శ్రీ గణపతి శ్రీ అన్నపూర్ణాదేవి,శ్రీ శివుని రాతి విగ్రహాలకు ఆలయ పురోహితులు గుగ్గొల్ల ఆనందయ్య,ఉమా శంకర్ పంతుల్ల ఆధ్వర్యంలో పుణ్యా వాచనం, అష్టదిక్పాలకుల పూజ గౌరీ పూజ స్వామివారికి మన్య సూక్త పంచామృత అభిషేక కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.రుద్ర హోమంలో నలుగురు జంటలు పాల్గొన్నాయి, పాల్గొన్న భక్తకోటికి ఆశీర్వచనం తీర్థప్రసాద,అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలను ఆలయ కమిటీ ప్రతినిధులు గంప నాగేంద్రంగుప్తా, బొందుగుల మార్కండేయ గుప్తా, తోట వేణు గుప్తా,చెన్న సత్యనారాయణ గుప్తా,నవ్వోతూ రాము గుప్తాలు నిర్వహించారు.



## సమ్మక్కసారలమ్మ
# జాతర ప్రదేశం పరిశీలన



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 27 :** కమాన్ పూర్ మండలం పెంచికల్‌పేట్ గ్రామంలో నిర్వహించ నున్న సమ్మక్కసారలమ్మ జాతర ఏర్పాట్లను కమాన్‌పూర్ ఎంపీడీఓ ప్రియాంక మరియు ఎంపీఓ సౌమ్య మంగళవారం నాడు పరిశీలించారు. ఈ జాతర సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం, రహదారులు, వైద్య సదుపాయాలు, భద్రతా ఏర్పాట్లు వంటి అంశాలపై సంబంధిత అధికారులకు కమిటీ సభ్యులు సూచనలు చేశారు. ప్రత్యేకంగా పారిశుద్ధ్య నిర్వహణపై దృష్టి సారించి,చెత్త తొలగింపు,మరుగుదొడ్ల ఏర్పాటు సక్రమంగా చేయాలని ఆదేశించారు.అలాగే జాతర సమయం లో ట్రాఫిక్ నియంత్రణ,విద్యుత్ అంత రాయం లేకుండా చర్యలు తీసుకో వాలని, అవసరమైన వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. భక్తులు శాంతియుతంగా జాతరను నిర్వహించు కునేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పల్లె మాధవి-నారాయణ, పంచాయతీ కార్యదర్శి సూది రెడ్డి ప్రవళిక సమ్మక్క సారలమ్మ జాతర కమిటీ సభ్యులు, గ్రామ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## తండ్రి జ్ఞాపకార్థం
# విద్యార్థులకు బహుమతుల ప్రదానం



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జనవరి 27 :** ఎల్లారెడ్డిపేట మండలం నారాయణపూర్ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని సీనియర్ జర్నలిస్టు నిమ్మ బాల్రెడ్డి తన తండ్రి దివంగత నిమ్మ నారాయణరెడ్డి జ్ఞాపకార్థం బహుమతులను సోమవారం ప్రదానం చేశారు.పాఠశాలలో చదువుతున్న 160మంది విద్యార్థులకురూ. 5000 విలువచేసే బహుమతులను అందించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ దొమ్మాటి నరసయ్య,ఉపసర్పంచ్ మోతే మధుసూదన్ రెడ్డి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఎలగందుల దేవరాజు,జనహిత యూత్ కమిటీ సభ్యులు,నారాయణపూర్ సేవా సమితి సభ్యులు, పలువురు జర్నలిస్టులు, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డిపేట చేరుకున్న శ్రీసత్యసాయి ప్రేమ ప్రవాహిని రథయాత్ర



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జనవరి 27 :** శ్రీ సత్య సాయి ప్రేమ ప్రవాహిని తెలంగాణ వ్యాప్తంగా రథయాత్ర ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి మంగళవారం చేరుకుంది.పుట్టపర్తి శ్రీ సత్యసాయి బాబా మందిరం నుండి 05-12-2025 మంగళవారం ఈ రథయాత్ర ప్రారంభించబడిందని రాచర్ల గొల్లపల్లి - బొప్పాపూర్ శ్రీసత్యసాయిసేవ సమితి వారు,గొల్లపల్లి సర్పంచ్ కొండ రమేష్ గౌడ్ తెలిపారు.ఈ సందర్భంగా భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. అందులో భాగంగా రెడ్డి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కృష్ణారెడ్డి, సెస్ డైరెక్టర్ వరుస కృష్ణ హరి,కాంగ్రెస్ పార్టీ నాయకులు బందారి బాల్ రెడ్డి,గూడా సిద్ది రెడ్డి,నంది కిషన్,గుర్రాల రాజిరెడ్డి,బిఆర్ఎస్ పార్టీ లీడర్ దూస శ్రీనివాస్, శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల్ స్వామి ఆలయ కమిటీ ప్రతినిధులు మేగి నరసయ్య,పోతు ఆంజనేయులు,ముప్పవరం రాధాకృష్ణారావు,గంప నరేష్, జర్నలిస్టు రవికాంత్‌గౌడ్ రాచర్ల గొల్లపల్లి బొప్పాపూర్ శ్రీ సత్యసాయి సేవా సమితి భక్తులు దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

# కాంగ్రెస్ నాయకుల సస్పెన్షన్ ఎత్తివేత



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 27 :** ఇటీవల సస్పెండ్ కు గురైన పలువురు కాంగ్రెస్ నాయకుల పై సస్పెన్షన్ ఎత్తివేయడం జరుగుతుందని పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు మాజీ జడ్పిటిసి చొప్పరి సదానందం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్ర ఐటీ మరియు ఇండస్ట్రీస్ శాఖామాత్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశానుసారం సీతంపేట్, గ్రామానికి చెందిన కూరకుల పర్వతాలు మరియు ఇతర నాయకులను ఖమ్మం పల్లి గ్రామానికి చెందిన బగ్గాని మొగిలి మరి ఇతర నాయకులను,పోతారం,ముప్ప పేట,మైదాంబండ గ్రామాలకు చెందిన నాయకుల పై ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో చేసిన సస్పెన్షన్ను గౌరవ మంత్రి ఆదేశానుసారం వారిపై ఉన్న సస్పెన్షన్ ఎత్తివేసి మంగళవారం నుండి నుంచి కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతారని తెలియజేస్తున్నాం.

# భద్రత పాటించండి.. క్షేమంగా వెళ్ళండి..

**-కమాన్‌పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జనవరి27 :** వాహనదారులు రోడ్డు భద్రత పాటించి ఇంటికి క్షేమంగా వెళ్లాలని ఎస్సై కొట్టే ప్రసాద్ అన్నారు. మంగళవారం కమాన్‌పూర్ గ్రామ పంచాయతీ పరిధిలోగల శ్రీ సమ్మక్క సాలమ్మ జాతర ప్రాంగణంలో ప్రజలకు అవగాహన సదస్సును సర్పంచ్ జంగిలి పోచాలు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై కొట్టే ప్రసాద్ మాట్లాడుతూ వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపరాదని ఎస్సై కొట్టే ప్రసాద్ సూచించారు. ఈ సందర్భంగా రోడ్డు భద్రత పాటించి ప్రమాదాలు నివారించే బాధ్యత ప్రతి వాహనదారునిపై ఉందని కమాన్ పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్ అన్నారు. శనివారం "అరేవ్ అలీవ్ "కార్యక్రమంలో గుండారంలో నిర్వహించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రభుత్వం ఎన్నో అవగాహన సదస్సులను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎస్ఐ అన్నారు. వాహనదారులు రోడ్డు భద్రత పాటించినప్పుడే వాహనాలు ప్రమాదాలకు గురి కావని అన్నారు. ప్రమాదాలకు కారణం మద్యం సేవించి వాహనాలు నడపడం అతి వేగంగా వెళ్లడం ముఖ్య కారణమని పేర్కొన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ పెట్టుకోవాలని అలాగే కార్లు నడిపేవారు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని సూచించారు. చాలామంది రోడ్డు భద్రత పాటించడం లేదని దీంతో ఎదురుగా వచ్చే వారికి సైతం ప్రమాదాలు జరిగే సూచనలు ఉన్నాయని అన్నారు. మొబైల్ మాట్లాడుతూ నడపడం ప్రమాదకరమని సూచించారు. తమపై కుటుంబ సభ్యులు ఎంతో ఆధారపడి ఉంటారని వాహనం పై వెళ్లేటప్పుడు తగు సూచనలు పాటించి జాగ్రత్తగా వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ ఐ ఖలీల్ ఖాన్ దాసి,శ్రీనివాస్, గ్రామ ఉపసర్పంచ్ రాజేందర్, సమ్మక సార్లమ్మ జాతర కమిటీ చైర్మన్ పిడుగు శంకర్, వైస్ చైర్మన్ జంగిలి కనకయ్య,వార్డు సభ్యులు పిడుగు సదయ్య(ఎల్ఐసి)తో పాటు పిడుగు స్వామి,రఫిక్ గుండ నరసయ్య,వడ్లకొండ శంకర్ తతదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్యలపై సమాచారం ఇవ్వండి

**-ఎన్పీడీసీఎల్ ఏఈ నల్ల అశోక్ కుమార్**




**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 27 :** విద్యుత్ సమస్యలు ఉన్నచో తమకు సమాచారం ఇవ్వాలని కమాన్‌పూర్ ఎన్‌పిడిసిఎల్. ఏఈ నల్ల అశోక్ కుమార్ కోరారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాపాటతో విద్యుత్ సమస్యలకు చెక్ పెట్టడం జరుగు తుందని గ్రామాల్లో ఏదైనా విద్యుత్ ఉన్నచో వాటిని పరిష్కరించేందుకే ప్రభుత్వం ప్రజా బాట కార్యక్రమాన్ని నిర్వహించడం అశోక్ కుమార్ అన్నారు. శనివారం రొంపి కుంట గ్రామ సర్పంచ్ గుమ్మడి శ్రీనివాస్ అధ్యక్షతన విద్యుత్ అధికారులు ప్రజా బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. రొంపికుంట గ్రామంలో ఐరన్ విద్యుత్ పోలులను విరిగిన కరెంట్ స్తంభాలను తోపాటు వివిధ సమస్యలను గ్రామంలో తిరుగుతూ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో ఏదైనా విద్యుత్ సమస్య ఉన్నచో అధికారులకు తెలియజేయాలని కోరారు. ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను నమోదు చేసుకొని త్వరిత గతిన సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు. ఏదైనా విద్యుత్ బిల్లుల సమస్య ఉన్నచో తమకు సమాచారం ఇవ్వాలని ఏఈ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ సిరిపల్లి కృష్ణ , లైన్ ఇన్స్పెక్టర్ కాసుల రవి,ఉప సర్పంచ్ ముత్యం శ్యామ్‌గౌడ్,మాజీ సర్పంచ్ కటకం రవీందర్,మాజీ ఎంపీటీసీ కటకం నారాయణ, వార్డ్ మెంబర్ కొండి అనిల్ ,లైన్మెన్ గురుముట్ల శ్రీధర్, కోల నరస గౌడ్ కమ్మగొని మల్లయ్య, అన్ మెన్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు ఉపాధి కల్పించడమే ప్రభుత్వ ధ్యేయం

**-రాష్ట్ర వక్స్ బోర్డ్ చైర్మన్ అజ్మతుల్లా హుస్సేన్**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జనవరి 27 :** మహిళలకు ఉపాధి కల్పించడమే తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర వక్స్ బోర్డ్ చైర్మన్ అజ్మతుల్లా హుస్సేన్ పేర్కొన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం కేంద్రంలో మంగళవారం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టినటువంటి ముస్లిం మైనార్టీ మహిళల ఉపాధి ప్రోత్సకల్లో భాగంగా కుట్టు మిషన్ల పంపిణీ మండల కేంద్రంలోని షాదిఖాన లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర వక్స్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా ఉసేని మైనార్టీ వెల్ఫేర్ జిల్లా అధ్యక్షురాలు భారతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర వక్స్ బోర్డ్ చైర్మన్ అజ్మతుల్లా హుస్సేన్ మాట్లాడుతూ గంభీరావుపేట ఎల్లారెడ్డిపేట మండలాల గాను 100 కుట్టుమిషన్లు మైనార్టీ వెల్ఫేర్ కింద ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి మైనార్టీ ఒంటరి మహిళ వితంతు మహిళ ఎవరి మీద ఆధార పడకుండా వారి ఉపాధి కొరకు ఈ మిషన్లు పంపిణీ చేస్తున్నామని రానివారు దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు, తన స్వంత గ్రామం గంభీరావుపేటలో తాను ఇక్కడే పుట్టి పెరిగి విద్యాభ్యాసం చేసి ఈ స్థాయికి ఎదిగానని పేర్కొన్నారు . గంభీరావుపేట అభివృద్ధి చేసేందుకు తనవంతు బాధ్యతగా పుట్టిన ఋణం తీర్చుకుంటానని చెప్పారు. రాజకీయాలకు అతీతంగా మండల అభివృద్ధికి అందరూ ఒక కుటుంబంలా ముందుకు రావాలని గ్రామ పంచాయతీ పాలక వర్గాలు,ప్రజా ప్రతినిధులు,అన్ని పార్టీల నాయకులకు పిలుపునిచ్చారు. ఎవరైనా ఏ వర్గానికి చెందిన వారైనా సహాయం కోసం తనను సంప్రదిస్తే తక్షణమే సహాయం అందిస్తానని స్పష్టం చేశారు. ఎస్సీ,ఎస్టీ,మత్సకారులు సహా కార్పొరేషన్‌లకు సంబంధించిన అవసరాలు ఉంటే కూడా సంప్రదిస్తే మార్గదర్శనం చేస్తానని తెలిపారు. గతంలో గంభీరావుపేటలో డిగ్రీ కాలేజీ ఏర్పాటు చేయించిన ఘనత తనదేనని, ఆ తరువాత మండలంలో కేజీ టు పీజీ విద్యాసంస్థలు ఏర్పడినట్లు గుర్తు చేశారు. స్థానికుల కోరిక మేరకు మరిన్ని వృత్తి విద్యా సంస్థలను తీసుకురావడాని కి చర్యలు చేస్తానని అన్నారు. ఇటీవల ఉపసర్పంచ్ కమలాకర్ రెడ్డి విజ్ఞప్తిపై పెద్దమ్మ స్టేజి వద్ద ఆర్టీసీ ఎక్స్‌ప్రెస్ బస్సులకు స్టాప్ ఏర్పాటుకు మంత్రి పొన్న ప్రభాకర్ తో మాట్లాడడం జరిగిందని త్వరలోనే స్టాప్ ఏర్పాటు చేస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధ్యక్షురాలు భారతి సర్పంచ్ మల్లు గారి పద్మ నర్సాగౌడ్,ఉప సర్పంచ్ కమలాకర్ రెడ్డి,జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు సాహెబ్,కాంగ్రెస్ పార్టీ గంభీరావుపేట మండల అధ్యక్షులు హమీద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్రి శ్రీనివాస్ రెడ్డి,బండారి బాల్ రెడ్డి, రాజ్ వీర్,వార్డ్ మెంబర్లు,మైనార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ, బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ మహిళలు పాల్గొన్నారు.

## త్రాగునీటి సమస్య ఉన్నచో తమ దృష్టికి తేవాలి

**-ఎంపీడీవో సాదినేని ప్రియాంక**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 27 :** గ్రామాల్లో త్రాగునీటి సమస్య ఉన్నచో తమ దృష్టికి తేవాలి అని ఎంపీడీవో సాదినేని ప్రియాంక కోరారు. ఈ సందర్భంగా వచ్చిన సందర్భంగా గ్రామ కార్యదర్శి బచ్చల ప్రసాదు ను గ్రామంలో ఏదైనా త్రాగునీటి సమస్య ఉన్నచో తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. అలాగే మండలంలోని అన్ని గ్రామాల్లో త్రాగునీటి సమస్య ఉన్న ఆయా గ్రామాల సర్పంచులు గాని కార్యదర్శులు గానీ తమ దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. రానున్న ఎండాకాలంలో నీటి ఎద్దులు లేకుండా చూసుకునే బాధ్యత ఆయా గ్రామాల కార్యదర్శులపై ఉందని ఆమె పేర్కొన్నారు. ఆయా గ్రామాల కార్యదర్శులు సర్పంచ్లు ఎప్పటికప్పుడు నీటి సమస్య ఆయా గ్రామాల్లో తెలుసుకోవాలని సూచించారు. ఆమె వెంట ఎంపీ ఓ సౌమ్య సర్పంచ్ జంగిలి పోచాలు, ఉపసర్పంచ్ అంబిరి రాజేందర్ ఉన్నారు.

## చెత్త రహిత గ్రామంగా తీర్చిదిద్దుదాం



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 27 :** గుండారం గ్రామాన్ని చెత్తరహిత గ్రామంగా తీర్చిదిద్దుదామని సర్పంచ్ జంగిలి పోచాలు ఉపసర్పంచ్ అంబిరి రాజేందర్ అన్నారు. గుండారం గ్రామంలో గత వారం రోజులుగా స్పెషల్ పారిశుద్ధ్య పనులు గ్రామ కార్యదర్శి బచ్చల ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా గుండారంలోని వివిధ వాడల్లో పూర్తిస్థాయిలో పారిశుద్ధ పనులను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ పోచాలు మాట్లాడుతూ గ్రామంలో మురికి కాలువల్లో ఎటువంటి చెత్తాచెదారం వేయకుండా నిర్దేశించిన ప్రాంతంలోనే చెత్త వేయాలని కోరారు. తమ ఇండ్ల వద్ద ఎటువంటి నీరు విలువ ఉండకుండా చూసుకునే బాధ్యత ప్రతి ఒక్కరిదని పేర్కొన్నారు. గుండారం గ్రామం లోని అన్ని మురికి కాలువల్లో పేర్కొన్న చెత్త చెదాన్ని పూర్తిస్థాయిలో తొలగించడం జరిగిందని ప్రత్యేకంగా పరిశుద్ధ కార్మికులను పెట్టి మురికి కాలువలను తీయించడం జరిగిందని పేర్కొన్నారు.

## యువత క్రీడల్లో రాణించాలి



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్,జనవరి 27 :** యువత క్రీడల్లో రాణించాలి అని జూలపల్లి గ్రామ ఉపసర్పంచ్ గడ్డం రాజమహేందర్ అన్నారు. కమాన్ పూర్ మండలం జూలపల్లి గ్రామంలో ఈ నెల 25,26వ తేదీల్లో కమాన్ పూర్ మండల షటిల్ టోర్నమెంట్ జరిగినది. హోరాహోరిగా కొనసాగింది. ఇందులో జరిగిన షటిల్ టోర్నమెంట్ లో మొదటి విజేతలుగా కమాన్ పూర్ కు చెందిన జంగపల్లి రవి, మేడగొని సాయికిరణ్ టీం, రెండవ విజేత కల్వల రాకేష్ , కోలేటి మహేష్ టీం గెలుపొందగా, మొదటి విజేతలకు 3000/- రూ. జూలపల్లి గ్రామ ఉపసర్పంచ్ గడ్డం రాజమహేందర్,రెండవ విజేతలకు బొల్లపల్లి సందీప్ 2000/- రూ లు అందజేయగా. అలాగే గెలుపొందిన వారికి జూలపల్లి గ్రామానికి చెందిన ఎండి. సర్జిల్ పర్వీజ్‌స్మారక అర్థం షీల్డ్‌లు వారితమ్ముడు మరియు మిత్రులు అందజేశారు.

# నూతన వాటర్ ట్యాంక్ నుండి త్రాగునీటి సరఫరా చేయండి

**-సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 27 :** తాగునీటి సరఫరా విషయంలో లక్ష్మీ నగర్ ప్లాట్లలోని 650 ఇంటి స్థలాలతో పాటు నూతన లద్నాపూర్ ఫ్లాట్స్‌లోని 550 ఇంటి స్థలాలను కలుపుకొని, నూతనంగా నిర్మించిన వాటర్ ట్యాంక్ నుంచి ఈ ప్రాంతాలకు తాగునీరు సరఫరా చేయాలని స్థానిక సర్పంచ్ పల్లె ప్రతిమ పివి రావు అవసరమైన కార్యాచరణ ప్రణాళికను తయారుచేయాలని కోరారు. మిషన్ భగీరథ గ్రిడ్ ఆర్డబ్ల్యూఎస్ ఏఈ అర్షణపల్లి.సాయినిత్య తెలిపారు. ఈ మేరకు మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశాలతో మిషన్ భగీరథ గ్రిడ్ అధికారులు వాటర్ ట్యాంక్ ను పరిశీలించారు. సింగరేణి యాజమాన్యం రూ కోటి పది లక్షలతో నిర్మించిన ఐదు లక్షల గ్యాలన్ల వాటర్ ట్యాంక్ వృధాగా ఉంటుందని సర్పంచ్ పల్లె ప్రతిమా పీవీరావు, లద్నాపూర్ సర్పంచ్ వనం రామచంద్రరావు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై విచారణ జరిపి తాగునీటి ఎద్దడి తీర్చాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పుణ్యం మణితేజ, బత్తిని ప్రశాంత్, సూత్రం శ్రీధర్, గుగ్గిళ్ల సోమయ్య, తాటికొండ మొగిలి, లక్ష్మారెడ్డి, బైరంగుల యాదగిరి, అలవాల రాజయ్య, సూత్రం నరేష్, పులిపాక రాజన్న, ఏకు రవీంద్ర, ఏకు సురేష్, బొగే సతీష్, దేవసాని రాజయ్య, ఎత్తడి నర్సయ్య, ఎండి, మొహిద్, బైరంగుల మంజుల, పద్మతో పాటు కాలనీకి చెందిన పలువురు స్థానికులు పాల్గొన్నారు.

# పేదల వ్యతిరేక ప్రభుత్వం బిజెపి ప్రభుత్వం



**చురకలు విలేఖరి వీణవంక జనవరి 27 :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును యధావిధిగా కొనసాగించాలని, పేరు మార్పుకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ఆధ్వర్యంలో వీణవంక మండలం లస్మక్కపల్లె గ్రామంలో చేపట్టిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిపిసిసి ఉపాధ్యక్షులు కరీంనగర్ జిల్లా అబ్జర్వర్ నమిండ్ల శ్రీనివాస్, గౌస్ హాజరై మాట్లాడుతూ.. రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పేద ప్రజల కోసం తీసుకొచ్చిన పథకం ఉపాధి హామీ పథకం అని గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ పేరు మార్చడం సిగ్గుచేటు అని అన్నారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ చట్టాలను తీసుకువచ్చి రైతులను నడ్డి విరిచే విధంగా చేసిందని, పేద ప్రజలు ఉపాధి హామీ పనికి పోవాలంటే కిలోమీటర్ల దూరంలో పనిచేసే విధంగా చట్టం తీసుకువస్తుందని అన్నారు. దేశవ్యాప్తంగా ఉపాధి హామీ కూలీలు పాట జిపి లలో తీర్మానాలతో పాటు సంతకాల సేకరణ చేయాలని కోరారు. మండలంలోని మంగళవారం పలు గ్రామాల చెందిన సర్పంచులు తీర్మానాలు చేసిన పత్రాలను అబ్జర్వర్కు అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు గెల్లు శ్రీనివాస్ యాదవ్,జడల శ్రీకాంత్, అందె శ్రీమతి, అప్పల తిరుమల, దూడపాక శ్రీవాణి,ఇల్లందకుంట దేవస్థానం ధర్మకర్త జున్నుతుల మధుకర్ రెడ్డి, ఉపసర్పంచ్లు మైపాల్ రెడ్డి,మ్యాక శ్రీనివాస్ మాజీ ప్రజా ప్రతినిధులు కార్యకర్త పాల్గొన్నారు.

# హుజురాబాద్ 16వ వార్డులో ద్విముఖ పోరు తప్పదా?

**-బిఆర్ఎస్ నుండి మారేపల్లి సుశీల,కాంగ్రెస్ నుండి రావులకార్ పద్మ**





**చురకలు ప్రతినిధి,హుజూరాబాద్, జనవరి 27 :** హుజూరాబాద్ 16వ వార్డులో పోటీ ఆసక్తికరంగా మారింది. ఇక్కడ బిఆర్ఎస్ నుండి తాజా మాజీ కౌన్సిలర్ మారేపల్లి సుశీల పోటీ చేస్తుండగా కాంగ్రెస్ నుండి రావులకార్ యాదగిరి సతీమణి రావులకార్ పద్మ పోటీ చేస్తున్నారు.రావులకార్ యాదగిరి సోదరుడు రాజేందర్ గతంలో మూడు సార్లు నాటి మేజర్ గ్రామపంచాయతీ వార్డు సభ్యునిగా ఎన్నికై సేవలందించారు.వారి కుటుంబానికి స్థానికంగా మంచి పేరుంది. మొదటి నుండి వారి కుటుంబం కాంగ్రెస్‌లో ఉంది.గతంలో సింగాపురం రాజేశ్వర రావు,కేతిరి సాయిరెడ్డి,గడ్డం వెంకటస్వామి, కేతిరి సుదర్శన్ రెడ్డిలతో కలిసి పనిచేసారు. ఎలాగైనా ఈ స్థానాన్ని కైవసం చేసుకోవాలని కాంగ్రెస్ యత్నిస్తోంది. రావుల కార్ కుటుంబం మంగళవారం సాయంత్రం నియోజక వర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్‌ను టికెట్ కోసం కలిశారు. ఆయన సానుకూలంగా స్పందించినట్లు తెలుస్తోంది.ఐతే ఈ వార్డు నుండి బీజేపీ అభ్యర్థిగా ఎవరు పోటీలో ఉంటారనేది ఇంకా తెలియడం లేదు. ఇదిలాఉంటే మున్సిపల్ చైర్మన్ పదవి ఎస్సీ రిజర్వు అయింది.ఇప్పటికే బిఆర్ఎస్‌లో బండ సింధూజ,తొగరు ప్రియాంక,మొలుగు సృజన,మారేపల్లి సుశీల నలుగురు పోటీలో ఉన్నారు. ఐతే..కాంగ్రెస్ నుండి మాత్రం యేముల పుష్పలతతో పాటు మరికొందరు ప్రయత్నాల్లో ఉన్నట్లు తెలుస్తోంది. కాగా ఈ వార్డు నుండి అధికారపార్టీ అండతో రావులకార్ పద్మ పోటీ ఉత్కంఠను రేపుతోంది. తనకు ఒక్కసారి అవకాశం కల్పించాలని, ప్రణవ్ సహకారంతో వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు.

# సమ్మెలో పాల్గొన్న బ్యాంకు సిబ్బంది



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జనవరి 27 :** పెద్దపల్లి జిల్లాలోని పలు బ్యాంకు ఉద్యోగులు సమ్మెలో పాల్గొన్నారు. యుఎఫ్బి యు పిలుపు మేరకు కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు టిసిసిబి ఈఏకరీంనగర్ యూనిట్ పెద్దపల్లి జిల్లాలో నీ అన్నీ బ్రాంచ్ లా ఉద్యోగులు సమ్మెలో పాల్గొనడం జరిగింది.గోదావరిఖని బ్రాంచ్ ముందు 5రోజుల పనిదినాలు ఐ బి ఏ తో అంగీకరించిన తర్వాత కేంద్ర ప్రభుత్వం అడ్డుకోవడం ను వ్యతిరేకించి నినాదాలు చేసినారు అటు తర్వాత యు ఎఫ్ బి యు యూనియన్ సమన్వయం చేసుకొని అన్ని బ్యాంకు ఉద్యోగులతో కలిసి ఎస్.బి.ఐ మున్సిపల్ చౌరస్తా నుండి నుండి చౌరస్తా వరకు ర్యాలీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఏఐఎమ్ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ వా శ్రీనివాస్ కరీంనగర్ జాయింట్ సెక్రటర ఎం శ్రీనివాస్, యూనియన్ నేతలు ఎం దిలీప్ కుమార్, సాగర్ రెడ్డి, మేనేజర్లు ఎం రమేష్ జి సరోజన మరియు అధిక సంఖ్యలో బ్యాంక్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## కండే మల్లయ్య నేత్రదానం మానవత్వానికి నిదర్శనం



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 27 :** రామగిరి మండలం రత్నాపూర్ గ్రామానికి చెందిన కండే మల్లయ్య మంగళవారం పరమపదించారు. వారి భార్య గట్టమ్మ,కుమారులు గట్టయ్య,పోచం,రవి కుటుంబ సభ్యులు నిర్ణయం మేరకు నేత్రదానం చేయడానికి ముందుకు వచ్చి లయన్స్ క్లబ్ డైరెక్టర్ గంట వెంకటరమణారెడ్డికి సమాచారం అందించగా లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీకాలనీ మరియు సదాశయ ఫౌండేషన్ వారి సహకారంతో,క్లబ్ డైరెక్టర్ మరియు మాజీ జడ్పీటీసి గంట వెంకట రమణారెడ్డి ఆధ్వర్యంలో ఎల్.వి.ప్రసాద్ టెక్నీషియన్ ప్రదీప్ కుమార్ నేత్రదానం కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ,మానవత్వానికి ప్రతీక అయిన నేత్రదానం ద్వారా మరెన్నో జీవితాలకు వెలుగు నింపవచ్చని పేర్కొంటూ,కండే మల్లయ్య కుటుంబ సభ్యుల గొప్ప నిర్ణయాన్ని అభినందించారు.ఈ కార్యక్రమం లో బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ తొట్ల తిరుపతి, ఆరెల్లి కొమురయ్య,మాజీ ఎంపీటీసీ ముత్యాల శ్రీనివాస్ గణపతి,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు అవినాష్ ముక్కెర,బండారి సదానందం,కుటుంబ సభ్యులు,బంధుమిత్రులు తదితరులు పాల్గొని నేత్రదానం వంటి మహత్తర సేవకు తమ మద్దతు ప్రకటించారు.

## మానవత్వం చాటుకున్న గర్జనపల్లి ఉప సర్పంచ్ న్యాత మోహన్



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జనవరి 27 :** మృతురాలు కుటుంబానికి 50 కిలోల బియ్యం,2000 రూపాయల నగదు అందజేత వివరాల్లోకి వెళితే రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలం గర్జనపల్లి గ్రామంలో ఇటీవల కొయ్యేటి కనకవ్వ (50) అనే నిరుపేద మహిళ అనారోగ్యంతో మరణించింది. విషయం తెలుసుకున్న ఇటీవలే నూతనంగా ఎన్నికైన గ్రామ ఉప సర్పంచ్ న్యాత మోహన్ మృతురాలు ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం 50 కిలోల బియ్యం, 2000 రూపాయల నగదు అందజేశాడు. తన మానవాత హృదయాన్ని పలువురు గ్రామస్తులు అభినందించారు.ఈ కార్యక్రమం లో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు గజ్జెల ప్రశాంత్,గౌరి రాజు, నగరపు దేవేందర్,చిన్నం నర్సయ్య,న్యాత రంజిత్,దుంపేట చంద్రయ్య, అబ్బనవేని శ్రావణ్,కుటుంబ సభ్యులు అనిల్,అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంఈఓకు శ్రద్ధాంజలి



**చురకలు ప్రతినిధి, హనుమకొండ జనవరి 27 :** పిఆర్టీయు రాష్ట్ర మాజీ అసోసియేట్ ప్రెసిడెంట్ ఉమ్మడి వరంగల్ జిల్లా ఎంఈఓ సంఘం మాజీ జిల్లా అధ్యక్షుడు కీ.శే చెన్న వెంకటనారాయణ 8వరోజు వారి ఫోటోకు పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు.వారి కుటుంబమునకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఆర్టీయు హనుమకొండ జిల్లా అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి మందల తిరుపతి రెడ్డి,పలీత శ్రీహరి,బాల్నే రామయ్య,వరంగల్ ఉమ్మడిజిల్లా మాజీ అధ్యక్షులు,జిల్లా అసోసియేటెడ్ అధ్యక్షులు దండ కోమల్ రెడ్డి, డిజిటియు రాష్ట్ర అధ్యక్షుడు కొమురయ్య పెండ్యాల,రిటైర్డ్ ఎంఈఓ దుప్పటి మొగిలయ్య, మోహనరావు, గంద్ర మధుసూధన్ రెడ్డి,బూర నారాయణ మాజీ ప్రధాన కార్యదర్శి,శ్రీకలకండ.కృష్ణ మూర్తి మాజీ మండల అధ్యక్షులు,దుప్పటి సదానందం హెడ్ కానిస్టేబుల్,రవ్వ రమేశ్,ముచ్చింతల హనుమంత రావు తదితరులు పాల్గొన్నారు.

# పాడి రైతులు పశువుల ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

**-కాట్రపల్లిలో ఉచిత పశు వైద్య శిబిరం**

**చురకలు ప్రతినిధి,హుజురాబాద్, జనవరి 27 :** హుజురాబాద్ మండలం కాట్రపల్లిలో మంగళవారం పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య ఆరోగ్య మరియు పునరుత్పత్తి శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని గ్రామ సర్పంచ్ పెరుమాండ్ల హైమా - బిక్షపతి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ హైమా - బిక్షపతి మాట్లాడుతూ పాడి రైతులు పశువుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని కోరారు. ఇలాంటి ఉచిత శిబిరాలను



సద్వినియోగం చేసుకొని పాల ఉత్పత్తిని పెంచాలని,పాడి పశువుల పెంపకం ద్వారా గ్రామీణ ఆర్థికవ్యవస్థ బలోపేతం అవుతుందని ఆమె వివరించారు.

**125 పశువులకు గర్భకోశ వ్యాధి చికిత్సలు**

పశువైద్య శిబిరంలో సింగాపూర్ పశువైద్యాధికారి డాక్టర్ పి. రవీందర్ రెడ్డి మాట్లాడుతూ.. పశువులలో వచ్చే గర్భకోశ సమస్యల వల్ల పునరుత్పత్తి తగ్గి రైతులు నష్టపోయే అవకాశం ఉందన్నారు. ఆధునిక చికిత్సా పద్ధతుల ద్వారా పశువులలో పునరుత్పత్తి సామర్థ్యాన్ని పెంచి, పాడిని లాభసాటిగా మార్చుకోవచ్చని సూచించారు. ఈ శిబిరంలో సుమారు 125 పాడి పశువులకు గర్భకోశ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చెల్పూర్ పశువైద్యాధికారి డాక్టర్ రాజేష్, జమ్మికుంట పశువైద్యాధికారి రాజ్ కుమార్, గ్రామ ఉపసర్పంచ్ గంగాదారి బిక్షపతి పాల్గొన్నారు. అలాగే గోపాల మిత్ర సూపర్వైజర్ రామ్ రెడ్డి, గోపాల మిత్రులు పెరుమాండ్ల రవీందర్, రమేష్, రైతులు తమ పశువులతో హాజరయ్యారు.

# మొన్న కాంగ్రెస్లో.. నేడు బిఆర్ఎస్‌లో

**-బిఆర్ఎస్ పార్టీలో చేరిన డాక్టర్ సురంజన్**
**-జమ్మికుంటలో రక్తి కడుతున్న రాజకీయం**

**చురకలు ప్రతినిధి, హుజురాబాద్, జనవరి 27 :** జమ్మికుంట మున్సిపల్ ఎన్నికల రాజకీయం రక్తికడుతోంది. రెండు రోజుల క్రితం కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రముఖ వైద్యుడు డాక్టర్ సురంజన్ మంగళవారం ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి గారి ఆధ్వర్యంలో బిఆర్ఎస్



పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా కౌశిక్ రెడ్డి ఆయనకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం డాక్టర్ సురంజన్ మాట్లాడుతూ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఆధ్వర్యంలో హుజురాబాద్ నియోజకవర్గం పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందుతుందని నమ్మకం ఉందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ రెండు సంవత్సరాలు గడిచినప్పటికీ నెరవేర్చడం లేదని, రానున్న రోజుల్లో బిఆర్ఎస్ పార్టీకి రాష్ట్రంలో ఎదురు ఉండదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావు, మాజీ మున్సిపల్ చైర్మన్ రామస్వామి, కెడిసిసి బ్యాంక్ మాజీ వైస్ చైర్మన్ పింగిళి రమేష్, మాజీ ఎంపిపి వెంకటేష్, మాజీ కౌన్సిలర్లు భాస్కర్, దిలీప్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధికి సహకరించండి

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 27 :**

గ్రామ అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని ఆర్జీ 3 జిఎం సుంకర మధుసూదన్ ను జూలపల్లి సర్పంచ్ పోల్ దాసరి వనిత సాయికుమార్ కోరారు. మంగళవారం పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలం జూలపల్లి సర్పంచ్ పోలుదాసరి వనిత



సాయికుమార్ ఆర్ జి -3 జిఎం ఎస్ మధుసూదన్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించడం జరిగింది. మరియు జూలపల్లి గ్రామ అభివృద్ధికి మరియు యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని గ్రామ అభివృద్ధిలో సహాయ సహకారాలు అందించాలని మరియు చెరువు కట్ట వెడల్పుకు తమ వంతు సహకారాన్ని అందించాలని వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అంబటి శంకర్ పాల్గొనడం జరిగింది.

# కొత్తగట్టులో..పారిశుధ్య సిబ్బందిని ప్రశంసించిన గ్రామస్తులు

**(కోరెం సుధాకర్ రెడ్డి, చురకలు ప్రతినిధి, హుజురాబాద్)**

వరంగల్ - కరీంనగర్ రహదారి పక్కనున్న శంకరపట్నం మండలం కొత్తగట్టు గ్రామపంచాయతీ పారిశుధ్య సిబ్బంది అకింత భావంతో నిబద్ధతతో విధులు నిర్వహిస్తున్నారు. కొత్తపాలక వర్గం కొలువు తీరకముందు నుండి సిబ్బంది గ్రామ వీధులను పరిశుభ్రంగా ఉంచడంతోపాటు పారిశుధ్యాన్ని నిర్వహిస్తున్నారు. డ్రైనేజీలను ప్రతినిత్యం శుభ్రం చేస్తున్నారు. అలాగే తాగునీటి సరఫరా నిర్వహణ ఇతర పనులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా



గ్రామస్తులు కారోబార్ సంపత్ రావు, పారిశుధ్య కార్మికులు వెనికేపల్లి సారయ్య, దేవేంద్ర, రామగిరి నరేష్, రామగిరి శ్రీకాంత్, అంబాల అంజి తదితరులను గ్రామానికి చేస్తున్న సేవలను ప్రత్యేకంగా అభినందించారు.

# పివి జిల్లాకు హుజురాబాద్లో ర్యాలీ ధర్నా



**చురకలు ప్రతినిధి,హుజురాబాద్, జనవరి 27 :** హుజురాబాద్ కేంద్రంగా పివి జిల్లాను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఐక్య కార్యాచరణ కమిటీ (జెఎసి) ఆధ్వర్యంలో మంగళవారం కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్,ఆర్ఎంపిలు స్థానిక పట్టణంలో ధర్నా,రాస్తారోకో జరిగాయి. బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం నుండి ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ కూడలివద్ద ధర్నా చేసారు. ఈ సందర్భంగా జెఏసి నాయకులు మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం జిల్లాల పునర్విభజన చేయాలని ప్రయత్నం చేస్తోందని,ఈ సారి హుజురాబాద్‌కు అన్యాయం చేయొద్దని అన్నారు.దేశానికి సేవలందించిన దివంగత ప్రధాని, ఆర్థిక సంస్కరణల పితామహుడు, స్థితప్రజ్ఞ భారతరత్న పివి నరసింహా రావు పేరుమీద హుజురాబాద్ పీవీ జిల్లాను ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు.జిల్లా ఏర్పాటుకు సంబంధించి అన్ని రకాల వనరులు, సౌకర్యాలు,అర్హతలు,జనాభా,విస్తీర్ణం గ్రామాలు,మండలాలు అన్ని ఉన్నాయని వారన్నారు.పివి జిల్లా సాధన కోసం రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసి రావాలని,ప్రభుత్వంపై ప్రజాప్రతినిధులపై ఒత్తిడి తేవాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జెఏసి నేతలు భీమోజు సదానందం, పలకల ఈశ్వర్ రెడ్డి, పొడిశెట్టి వెంకట్రాజం,వేల్పుల రత్నం,చందుపట్ల జనార్ధన్, వేల్పుల ప్రభాకర్, వెంకటేష్, కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ప్రతినిధులు కర్ర పాపిరెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,రాజేశం,కందగట్ల శ్రీనివాస్, చిలకమారి శ్రీనివాస్,కృష్ణమూర్తి, జగదీశ్,మంచికట్ల సదానందం, పిట్ట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి



**-నాప్కాబ్ మాజీ చైర్మన్ కొండూరు రవీందర్రావు**

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జనవరి 27 :**

క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని స్నేహపూర్వక వాతావరణాన్ని పెంపొందిస్తాయని నాప్కాబ్ మాజీ చైర్మన్ కొండూరు రవీందర్రావు అన్నారు. ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లిలో జరిగిన జిల్లా స్థాయి క్రికెట్ పోటీలలో విజేతలకు బహుమతుల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. క్రీడలను స్నేహపూర్వక వాతావరణం లో ఆడాలని క్రీడాకారులకు సూచించారు. క్రీడలను తీగల ప్రకాష్ గౌడ్ ,అభిరామ్, పెద్దూరి అజయ్ క్రికెట్ పోటీలకు నిర్వాహకులుగా వ్యవహరించారు. ఈ పోటీల్లో రాజన్న ఎలె వన్ వేములవాడ జట్టు విన్నర్ గా, రాచర్ల గొల్లపల్లి జట్టు రన్నర్ గా గెలుపొందారు. విజేతలకు మొదటి బహుమతి 20వేల రూపాయల నగదును కప్ ను, గొల్లపల్లి సర్పంచ్ కొండ రమేష్ గౌడ్, రెండో బహుమతిని ఉపసర్పంచ్ పొన్నాల మణెమ్మ పదివేల రూపాయల నగదు,కప్ ను వీరిరువు స్వంత ఖర్చులతో అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పాలకవర్గం తో పాటు ఎల్లారెడ్డిపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ గౌడ్, మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు నరసయ్య మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సాబేర బేగం,మాజీ జెడ్పిటిసి చీటీ లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.